


"ఇదుగో! ఇదే ఆఖరుసారి చెబుతున్నా— తర్వాత నన్నని ప్రయోజనం లేదు. గడువులోగా బాకీ ఇవ్వవలసిన ఆరు వేలూ అణా పైసల్తో సహా చెల్లించావా సరి. లేదా నా పెళ్ళాంబిడ్డల్ని నీవు కపించి లాభం ఉండదు జాగ్రత్త!"

చెప్పవలసిన మూడుముక్కలు టకీమని చెప్పి వెనక్కి తిరిగాడు వీరభద్రం.

పడిగొడ్డు తొక్కిన బ్రతుకుతో, ముళ్ళ కంచెపై దుప్పటిపడ్డవానిలా కర్మవిధివశుడై విగూఢంగా నిట్టూర్చాడు సూర్యం.

దుఃఖసాగరంలో విషాదలహరులు రెండు ముడులు రేగాయి చక్రవర్తికి.

* * *

"అమ్మాయి రాణీ! నువ్వు ఎప్పుడెళ్ళాలమ్మా కాలేజీకి – ఎంతకట్టాలి? అసలు మొత్తం నీకెంత కావాలి?" వీరభద్రం మాటుగా అడిగాడు.

'మామూలు పెరంఫీజా కాక ఈ నెలకు మూడువందలు కావలసి ఉంటుంది నాన్నా' హుందాగా జవాబిచ్చింది రాణీ.

"మూడువందలే! ఏమిటే మహాలావు ఖర్చులునీకు–ఎంతసేపు గుడ్డలు! దేనికైనా అంతూ పొంతూ ఉండాలి. జార్జెట్టూ కూడా కట్టిఉండదు చదువుకునే రోజుల్లో ఈ జార్జెట్టూ, ఈ శాటిన్‌లూను. ఎక్కడి డబ్బూ కట్టిన అందం ఉండిచావని గుడ్డలకు పెడతారు ఏం పిదపకాలం వచ్చిందో" విసుక్కున్నాడు వీరభద్రం–

రాణీ నొచ్చుకున్నది. ఒకవైఖరిగా కళ్లు చిట్లించి నూతిమొసల్లా చూపులు పెట్టి "నాన్నా అయితే ఆడవాళ్ల బట్టలదగ్గర్నించీ వాటి ఖరీదుల్నించీ నీకు అక్కర్లేనిదంటూ లేదన్నమాట! మూడువందలకు బట్టలేంరావు నాన్నా పోదాగా బతికాలనుకుంటే! ఈమాత్రానికే నీకింతకష్టం దేనికి – సరైన బట్టలైనా లేక నాటివాళ్ళల్లో తలెత్తు కెలా తిరగాలి–" అక్కసును అక్షరాల్లోకి అనువదించింది రాణి

కండువా విదలించి భుజంపై పారేసి మూడునోట్లూ సోఫాలో పెట్టి పెడుతూ కానీ అమ్మా కానీ– ఇగుగో పికం – నా మాటలు అటే పట్టించుకోకండి మీరంతా –రోజులు ఒడవనీయండి ఎట్లాగో…" అంటూ ఆవేశంగా అని బిగువుగా వెళ్లిపోయాడు వీరభద్రం.

'అనునిషితీరే అంత' అంటూ ఆ నోట్లు చేతిపట్టుకువచ్చి అమ్మాయిని అనునయించింది. వర్ణనమ్మ.

నవ్వారుతో కటిన పౌతజంప ఖానా బ్లడింగు, గుండీకిబగులు ఒక పిన్నీసు పెటు కున్న షర్టుతో చక్రవర్తి, కొత్తకాన్వాస్ షూల్డాలు మొదలైన టిప్‌టాప్ సామంగులతో కూలింగ్ గ్లాసెస్‌తో రాణి, మరు నాడు ఉదయం బండీకి వచ్చి థర్డ్‌క్లాసు లోనూ, ఫస్టుక్లాసులోనూ ఎక్కారు. రైలు కదలిపోయింది నిశ్చలంగా.

*   *   *

చక్రవర్తిని గురించి రాణీ అభిప్రాయం 'మన్నుతిన్నపాము' అని.

…రాణీని గురించి అభిప్రాయ పడవలసిన అవసరం, అవకాశం లేకపోయాయి చక్రవర్తికి.

ఇద్దరూ మద్రాసులో ఒకేకాలేజీలో చదువుతున్నారు. ఆ విషయం ఇద్దరికీ తెలుసు కాని ఒకేక్లాసు కాదు. చక్రవర్తి ఎం. ఏ. ఫైనల్ ఇయరు. రాణీ బి. యే. లో నే ఉంది.

కాలేజీ డే ఉత్సవాల్లో లైలా మజ్నూ నాటకం ప్రదర్శించాలని తలచారు విద్యార్థి సంఘం.

మజ్నూ పాత్రధారిగా చక్రవర్తిని ముందే నిర్ణయించాడు సూత్రధారి. మేకప్ చేసిచూసి 'మై గాడ్ అచ్చంమజ్నూవే ఫో!' అంటూ జబ్బ చరిగొట్టాడు మిత్రుడు మోహన్‌రావు.

'చక్రవర్తి యెప్పుడూ ఇంత అందంగా కనిపించలేదు. వెలగల దుస్తులువేస్తే అతను చక్రవర్తిలాగానే ఉన్నాడు. పేదతనం అందాన్ని మసకమసకలాడింది,' అన్నది సరోజ – రాణితో కదూ అంది ప్రశ్నించే కనుపాపలతో……

ఈసుతో నిర్లక్ష్యంగా కళ్ళు చక్రవర్తి పైకి త్రిప్పిన రాణీ లజ్జతో మోసులు వేసే ఊసులతో కళ్ళను సరోజవైపు తిప్పింది తర్వాత అదో లోకంలో నివసించడం మొదలెట్టింది రాణి.

దేహం ఇక్కడే వదలి మరో లోకంలోకి బట్వాడా అయిన రాణిని బుగ్గపై వేలితో కోపంగా పొడిచి స్పృహ తెప్పించి మరీ అడిగింది మాలిని, 'అవతల పిలుస్తున్నారు వినపడుతోందా' అని.

రాణీ వెనుదిరిగి చూసేసరికి కాలేజి విద్యార్థి సంఘం నాయకుడు, నాటక సూత్రధారీ అయిన ఫలానా రావుగారు 'సదరు నాటకం వేసే విషయంలో లైలా పాత్రకు మిమ్మల్ని ముందే బుక్‌చేసుకుని వెనకాల అడగాలని వచ్చాం—ఇందు మూలంగా నాముక మీ అంగీకారం అడుగు తున్నాం గనుక అది ముందే ఇచ్చేసినట్లు భావిస్తూ మీకు నమస్తే"అని తరువాతి కార్యక్రమంలోకి వెళ్లిపోయాడు.

పెదవిదాకా వచ్చి ఆగిపోయిన అనుమానాల అభ్యంతరాల అనేక కారణాల మరీ భయాల తిరస్కారం పురస్కారంగా మారి పువ్వొత్తిలా నవ్వులు రాలువారాయి రాణీకి – మేకప్పులో చక్రవర్తిత్వం వెంపెసలారుతున్న చక్రవర్తి చలించాడు ఒకింత. "వీరభద్రం కూతురు రాణీయా!"

"అవున్నా – అప్పుడే విషాద భంగిమూనువ్వూనూ. ఇహ పద నీ పోర్షన్ చదవాలి" అన్నాడో నేస్తం.

క్రేతువుల కరతాళధ్వనుల మధ్య సవాలతు సవ్వోత్తులమధ్య నాయికానాయకులు రజతపాత్రలందుకున్నారు ఉత్తమ నటనకు. కాలేజీడే ఉత్సవాలు దీపావళిలా వెలుగుతో వెలసిపోయాయి.

వీరభద్రం సూట్ ఫైలు చేశాడు కోర్టులో– సూర్యం–ఫలానా తేదీలోగా బాకీ మొత్తం కక్కాలని–లేదా అటాచ్‌మెంటు తప్పదనీ జడ్జి గర్జించాడు.

సదరు తేదీకి అన్నీ అయిపోయాయి. సూర్యం సూర్యచంద్రాదులు కూడా తోడుండే పాకలో కాపురం– బతికలేక బడి పంతులు ఉద్యోగం బరువుగా లాగుతూ.

ఇంట్లో వస్తు పట్టించుకుంటూ వీరభద్రం సూర్యం వెంబూ తప్పేలా, ఇల్లూ వాకిలీ వేలం వేసిన బాపతు డబ్బు అంతా బాకీ క్రింద జమ కట్టించి, గుమాస్తా రామనాథంతో 'ఏమంటున్నారు తండ్రీ కొడుకూను?' అన్నాడు వైఖరిగా తన దెబ్బకు సూర్యం చక్రవర్తీ ఏమనుకుంటున్నారో తెలుసుకుందామని.

భాగ్యవంతుల కొంపల్లో భాషాప్రవీణ రామనాథం చేతులు నలుపుతూ–"ఆఁ ఇంకా అనేదేముంది—కొంపంతా చీకటయ్యాక వాడింకా సూర్యమేమిటి?" అన్నాడు దీర్ఘంతీస్తూ—

సింహంలా నోరంతా తెరిచి 'హహహ' అని హాసగర్జన చేశాడు స్వీయ విజయచిహ్నంగా వీరభద్రం. కొంచెంసేపు ఇలా గడిచింది.

'చక్రవర్తిట. కొడుకు పేరు పెట్టాడు చూసు. దేనికి చక్రవర్తో! మాడుకు క్కతింటానికి' అన్నాడు బొజ్జ నిమురుకుంటూ వీరభద్రం ఏవగింపు మొహంతో…

"అయ్యా ఒక్కమాట! ప్రపంచం చూడండి–అన్నీ విపర్యాయాలూ, విపరీతాలూనూ. గ్లాసెడు మంచినీళ్ళు తెచ్చిపెటని పిల్ల పేరు గంగ! కానీలేని బిచ్చగత్తె పన్నెండో కూతురుపేరు రాజకుమారి–పట్టెడన్నం పెట్టి యెరగని మహాతల్లి అన్నపూర్ణ! హేదో — విలోమానుబంధాలూ, విపర్యయానువాదాలూను లోకం–" అన్న రామనాథం పాండిత్యప్రకర్షకు బొబ్బగింత పెట్టి నవ్వి 'అద్భుతం' అని తలవిదలించి కొంప్లిమెంటిచ్చాడు వీరభద్రం.

తన కూతురు నిజంగా రాణీయే అనుకున్నాడు సగర్వంగా తనలోతాను.

'అన్నట్టు అమ్మాయి దగ్గరనుంచి ఉత్తరం రాలేదేమిటో, ఈ గొడవల్లో మరచాను'.

రామనాథం అందుకున్నాడు.

'అమ్మాయిగారు మూడు లెటర్స్ రాశారండీ వారం వారం తేడాతో — మూడు మూడు వందలు పంపమని — తొ మ్మిది

ఒకడు : "అతను నీ గురించి లేని అబద్ధాలన్నీ చెబుతున్నాడు."

రెండోవాడు : "చెప్పనీ నాకేం ఫర్వాలేదు."

ఒకడు : "అదేవిటీ."

రెండోవాడు : "నా గురించి ఉన్న నిజాలు చెబితేనే నాకు భయం."

# ★ విపర్యయాలు ★

వందలు పదరు పేరకు దాఖలు చేశానండి మనియార్డరుగా——ఈ గొడవల్లో నేనూ మర చాను' అన్నాడు కంఠం, కాళ్లూ వణుకుతూ వినయం ప్రస్ఫుటమౌతున్న రామనాథం.

కాలుతున్న వళ్ళు పట్టించుకోలేక మండుతున్న ఉక్కపిండంలా స్నానాలకొట్లోకి వెళ్ళి అవుత్ ఖానాజీవంతీ పేశాడు వీరభద్రం.

'ఆయన తత్త్వమే అంత ఇవాల్టిదా' అని రామనాథంతో అంటూ మూతివిరుస్తూ వెనుదిరిగి లోపలికి వెళ్ళింది వర్ధనమ్మ.

ఒకనాడు వీరభద్రం పేరిట ఉత్తరం వచ్చింది.

పరీక్షలకు అమ్మాయి హాజరు కాలేదని... హాస్టల్‌లో ఆమె ఉండటం లేదని...పది హేనురోజుల క్రితం ఖాళీ చేసిందని...

తెల్లబోయాడు వీరభద్రం......బావురుమంది వర్ధనమ్మ...కనుబొమలు ముడివేసి మరీ ఆలోచించసాగాడు రామనాథం.

వర్ధనమ్మకు ధైర్యంచెప్పి, రామనాథం భార్యను ఆమెకు తోడుగా ఉంచి వీరభద్రం రామనాథం ఆదుర్దాగా బయలుదేరి వెళ్లారు మూడు గంటలబండీలో మద్రాసు.

రైలు నడుస్తుండగా రామనాథం అన్నాడు..."మన సూర్యం కొడుకున్నాడే వాడికైనా తెలీకుండా ఉంటుందంటారా... ఏమిటో...ఏం జరిగిందో ఎక్కడైనా అమ్మాయి కనిపించి అయినా ఉండదూ"

చటుక్కున ఏదో స్ఫురించిన వీరభద్రం "లేకపోతే మనమీద పగచేత ఆ దిక్కుమాలిన చక్రవర్తిగాడు ఏమైనా అత్యాచారం చేయించలేదుగదా' డగ్గుత్తికతో సందేహం వెలువరించాడు.

"ఛాఛా వాడివల్ల అటువంటిదేం జరగదు. అయినా మొన్న తల్లిదండ్రుల్ని కూడా పిలిపించాడట మద్రాసు - వాళ్ళుకూడా వెళ్ళి పక్షం కావస్తోంది" అంటూ రామనాథం చెప్పుకు రాసాగాడు.

ఏమిటో గొడవ అన్నట్టు వీరభద్రం కిటికీలోంచి బయటికి చూస్తూ కాస్సేపు ఆలోచించాడు.

* * *

ఆదుర్దాతో ప్రిన్సిపాల్ రూంలో అడుగు పెట్టి, తొట్రుపాటు గొంతుతో తనవిషయం వివరించి ప్రిన్సిపాల్ వ్రాసిన ఉత్తరం చూపి ఏమిటని ప్రశ్నించాడు వీరభద్రం. ఆశతో ఆచూకీకోరకు రామనాథంకూడా కొన్ని ప్రశ్నలు వేశాడు. కాని ఇద్దరూ నిరుత్సాహంతో బయటికి వచ్చారు.

మళ్ళీ ఏదో జ్ఞాపకంవచ్చి రామనాథం లోపలికివెళ్ళి బయటికివచ్చాడు. "చక్రవర్తిగాడు పరీక్షలుకూడా వ్రాశాడట"అన్నాడు వీరభద్రంతో...అయితే యిప్పుడేమంటావ్' అన్నాడు వీరభద్రం. 'వాడింటి అడ్రెసు తీసుకున్నాను పోదాం పదండి మాంబళం'అంటూ దారితీశాడు రామనాథం.

ఇంటిగేటు మూసివుంది. "చక్రవర్తి సినీ ఆర్టిస్ట్" అని బోర్డు ఉంది.

గేటుదగ్గర తారట్లాడుతూ 'పెద్ద కొంపేంఉందూ, బంగళాన్నూ,వీడెవరో సినిమా యాక్టరు - ఛా వీడై ఉండడు' అనగానే


## సౌందర్యపు రహస్యమును తెలుసుకొంటోంది...

వయస్సులో చిన్నదైనా సౌందర్యముగా కనబడుటకు, కేశములను పొగసుగా కనపడేలా ఉంచుకొనుటలోని రహస్యమును తెలుసుకొనుటకు ఆమె కుతూహలపడుతోంది. తాతా వారి పెర్‌ఫ్యూమ్డ్ కోకొనట్ హెయిర్ ఆయిల్‌ను వాడమని ఆమెకు చెప్పింది. గత ఇరవైఐదు సంవత్సరములలో తల్లులు వారి ఆడపిల్లలకు యిస్తూన్న సలహా కూడ యిదే. ఆహ్లాదకరమైన పూల పరిమళముగల యీ శుద్ధమైన కొబ్బరి నూనె కేశముల కుదుళ్లకు పోషణ నిస్తుంది. కేశములను ఆకర్షణీయముగా కనపడేలా చేస్తుంది!



గేటు వెనక భాగమున్న అల్సేషియన్ కుక్క అరుపుకు ఉలిక్కిపడ్డాడు వీరభద్రం. 'కుక్కలున్నాయి జాగ్రత్త' అని నత్తురు నత్తురుమంటూ వ్రాసి ఉన్న బోర్డు చదివాడు రామనాథం.

ఇంతలో బంగళా సింహద్వారం లోంచి సిల్కు లాల్చీ, పైజామా వేసుకున్న ఒక యువకుడు మూర్తిగొన్న యువతిలాగా, సుందరతిలాగా దగ్గరకు వచ్చి చూసి, గేటు తెరిచాడు రామనాథం నిలువునా ఆశ్చర్య పోయి నేనెవరో.. అనబోయాడు 'అదేమి టండి గుర్తుపట్టాను రండి' అని ఆప్యాయంగా నవ్వి ఆహ్వానించాడు యువకుడు.

వీరభద్రం వెనుదిరిగి చూశాడు. అవమానం, ఆశ్చర్యం, భయం మూడుముప్పిరిగొని ఉక్కిరి బిక్కిరై పోయాడు. తలదించుకుని మెల్లిగా అడుగులు వేస్తూ వెళ్లిపోబోతాడు వీరభద్రం. రామనాథం ఏమీ చేయలేక ఇటు యువకుడివైపూ — అటు వీరభద్రంవైపూ చూస్తూ నిలబడ్డాడు. యువకుడు ఆశ్చర్యంతో చూస్తూ ఉండిపోయాడు క్షణం. ఇంతలో పెద్ద ప్లిమత్ కారు ఒకటి మెల్లిగా నడచి రెండడుగులు సాగిన వీరభద్రం ముందు ఆగింది.

కారులోంచి దిగిన ఒక బక్క పల్చటి పెద్దమనిషిని చూసి వీరభద్రం మతి నివ్వెరపడిపోయాడు. అయిదు వేళ్ళకు తొడిగిన రాళ్ళ ఉంగరాలు ధగధగ మెరుస్తుండగా వీరభద్రం భుజంపై చెయ్యి వేసి రండి వీరభద్రం గారూ అంటూ లోపలకి ఆహ్వానించి తీసుకువచ్చాడు.

గేటు దగ్గర నిలుచుండిపోయిన యువకుణ్ణి చూపిస్తూ 'వీడెవరో మీకు తెలుసను కుంటాను' అన్నాడు ఆవ్యక్తి. గొంతు కాస్త సర్దుకుని 'మీ అబ్బాయి' నేను గుర్తుపట్టాను. అన్నాడు అథో స్వరంతో వీరభద్రం. 'కాదు అయితే సరిగా గుర్తించలేదు ప్రఖ్యాత సినీనటుడు. లక్షాధికారి — పూర్వాశ్రమంలో ఒకబడి పంతులు కొడుకు — పేరుకు మాత్రం చక్రవర్తి —' అని కొంచెం ఆగి పరీక్షగా చూశాడు వీరభద్రం ముఖంలోకి ఆ పెద్ద మనిషి.

అణువు అణువు తనువెల్లా మాటలు ఈటెలై బాధించగా "సూర్యం-అదృష్ట వంతుడివి... నాకు ఈ జన్మలోనే బాగా బుద్ధి చెప్పావు" అని గొణిగాడు తలవంచు కుని వీరభద్రం.

ఏమీ అర్థంకాక తనను తను గిల్లి చూసు కుని మరీ చూస్తున్నాడు రామనాథం.


తిరిగి సూర్యం అందుకున్నాడు. 'అప్పటి చక్రవర్తి కాదు సుమండీ వీరభద్రం గారు. అన్నానికి లేనివాడు చక్రవర్తి ఏమి టంటూ మీరు నా ముఖాన్నే నిందించారు. కనుక నే మీ ముఖాన్నే నేనూ ఒకమాట చెప్పవలసివస్తున్నది. నా కొడుకు ఈ నాడు మీ యింటికే చక్రవర్తి - మీ అమ్మాయి నా కోడలు.'

ఈ మాటలు విని ఒక్కసారి గరిమనాభి తప్పినట్లయింది వీరభద్రానికి. ఉప్పెనలో తెప్పమీద ఉన్నట్లు కళ్లు తిరిగిపోయాయి.

'మంగళాశాసనం పొలిమేర దగ్గర కే అయిందిగా. సరే లోపలికి దయచేయండి బావగారూ, అమ్మాయినీ అల్లుణ్ణీ దీవించండి' అంటూ సూర్యం దారితీశాడు భావ గర్భితంగా.

వెంటనే వెనకనించి రామనాథం అన్నాడు. 'ఇంత ఆస్తిపరులై కట్నం ఆశించలేదు సరిగదా, ఉన్న చెంబూ తప్పేలా కూడా ఎదురిచ్చి చేసుకున్నట్లయింది' అన్నాడు. వీరభద్రం "డా టూ బ్రూటస్" అన్నప్పటి సీజర్ ముఖంపెట్టి 'రామనాథం

(63 వ పేజీ చూడండి)



# ఆంధ్రపత్రిక నుడికట్టు 20.

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | ■ | 2 | | 3 | | | 4 |
| | ■ | 5 | | ■ | | ■ | ■ | |
| 6 | 7 | | ■ | 8 | | 9 | | |
| ■ | | ■ | 10 | | ■ | | ■ | ■ |
| 11 | | 12 | | ■ | 13 | | 14 | |
| ■ | ■ | | ■ | 15 | | ■ | | ■ |
| 16 | | | 17 | | ■ | 18 | | 19 |
| | ■ | ■ | | ■ | 20 | | ■ | |
| 21 | | | | | | ■ | 22 | |

## ఆధారాలు

### అడ్డం

1. ఎలాచూసినా మారని మహాకవి.
2. కమ్యూనిస్టు -చిహ్నపు గంటుయొక్క కథకుడు.
5. ఇది వినోబా సర్వోదయంలోనే ఉంది. ఒట్టు!
6. గిలక లేని గ్రంథము వాపన.
8. శ్రీహరి కుమారుని రాణిని మనం ఏమని పిలవాలి?
10. వినాయక చవితిలో రుచి.
11. ఈ ఆంధ్రాభ్యుదయ కవి యుద్ధవ్యాపారి!
13. కటకంలో కరుణాపయోనిధి.
15. నవ్వడి ఆద్యంతాలలో వినబడుతుంది.
16. కొటకం రోజులలో ఇచ్చే అదనపు సొమ్ము
18. జగమెరిగిన బ్రాహ్మణుడు జందెం లేకపోయినా ఇది జపించాలా?
20. ఆలవాలంలో తలకొడితే లోకమిగులుతుంది
21. ఈ కథకుడు, మునిరత్నం.
22. అరుణాచలంలో ఉండే రచయిత!

### నిలువు

1. సాహిత్యంలో శ్రీకారంలాగ సంగీతంలో మొదటిదా?
2. చివర రాజుతో సినిమా కవి.
3 వనరుహంలో సదుపాయం.
4. టీక.
5. పాము సరళమైతే శోకం.
7. వసుధ మనిషిలో ఉండే రక్తనాళం.
8. మామిడిచెట్టు బహువచనంలో మారి.
9. ఆకలోసం మారిన కవిరా!
10. ఎట్టిదమకము! మన్యలో తిరగబడ్డ పుట్టిది
12. ఆటవిడుపు ఈ తరువు.
13. గడ్డముపై చేతితో చేసే దండయాత్రా!
14. ఊకొట్టిన ఊరగాయ.
15. నిజం!
16. సిరాతో రాసేది.
17. రెండో తార.
18. బాగా లంకలో చేపలు పట్టడానికి సాధనం దొరుకుతుంది.
19. త్రినేత్రుడి ఆయుధం.
20. — , అజీర్ణానికి మందు.

## 19-వ నుడికట్టుకు జవాబులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 టె | ట్టు | 2 సు | రి | ■ | ■ | 3 గొ | డ | 4 వ |
| డ | ■ | ల | ■ | 5 రా | మ | ష్ణు | ■ | ర |
| 6 ద | 7 ర | హా | స | ము | ■ | 8 త | ర | హా |
| ■ | గ | ■ | ■ | డు | ■ | న | ■ | లు |
| ■ | 9 డ | 10 వా | లి | ■ | 11 ఏ | ము | 12 క | ■ |
| 13 ఆ | ■ | విం | ■ | 14 పాం | ■ | ■ | డ | ■ |
| 15 పు | ర | టి | ■ | 16 చా | వు | 17 తే | లి | 18 వి |
| ప | ■ | 19 కూ | డ | లి | ■ | నా | ■ | త్త |
| 20 త్రి | పు | ర | ■ | ■ | 21 టి | లి | దా | నం |

## విపర్యయాలు

(11 వ పేజీతరువాయి)

అయింది చాలక నువ్వుకూడానా' అన్నాడు మహా నటునిలాగా.

అమ్మాయిని వెతుక్కుంటూవచ్చి ఒక గొప్పయింటి కోడలుగా చూసిన ఆనందంతో వీరభద్రం, విపర్యయసిద్ధాంతప్రవక్త రామనాథం ఇల్లు చేరుకున్నారు మర్నాడు.

మర్నాడు నవ్వు పట్టించుకుంటూ వీరభద్రం, 'నీ విపర్యయసిద్ధాంతం వీగిపోయిందోయ్ రామనాథం-దాని ప్రకారం చక్రవర్తి పెసా లేనివాడు కావాలి. లకారాలపై షికార్లు చేసేవాడు ఎలా అవుతాడు" అన్నాడు సల్లాపంగా.

'లంకంత మా కొంపకు వాడు చక్రవర్తి అయ్యాడే. బతిలేక బడిపంతులు కాదాకు! ఇది విపర్యయం కాదుటండీ-' అన్నాడు రామనాథం.

'మరి పెళ్ళి వాళ్ళఅంతసుకు తగటు ఇప్పుడైనా చేద్దామండీ-ఆ రిజిష్ట్రీ పెళ్ళితో సరిపెట్టుకోక-ఒక్కగా నొక్క పిల్ల మనకు' అన్నది వర్ధనమ్మ.

'చిన్నపిల్లలు పెద్దవాళ్ళకు బాగా బుద్ధి చెప్పారు. ఓ-ఎలుబస్సా-బస్సుఓడలూనూ-వదరు కథ అంతా విపర్యయాలు-విడ్డూరాలూను' అని గొణుక్కుంటూ మెట్లు దిగి ఇంటికి వెళ్ళాడు రామనాథం. ★

## చిక్కుప్రశ్నకు జవాబు

కృష్ణమూర్తి 25, సుబ్బారావు 21, రామారావు 16, వెంకటరెడ్డి 4 సినిమాలు చూశారు.

జాబితాలో ఉన్న అంకెల మొత్తం 198. జాబితాలో ఒక్కొక్కరి పేరు మూడేసిసార్లు వస్తుంది. అంటే వారు చూసిన మొత్తం సినిమాలసంఖ్య 198లో మూడోవంతు, అంటే 66 అన్నమాట. 66లోంచి మొదటి వరుసలోని 62తీసేస్తే అందులో లేని వెంకటరెడ్డి చూసిన సినిమాలసంఖ్య 4 వస్తుంది. అలాగే రెండో వరుసలోని 45 తీసేస్తే ఆ వరుసలో లేనిసుబ్బారావు చూసిన సినిమాల సంఖ్య 21 వస్తుంది. మూడో వరుసలోని 41 తీసేస్తే కృష్ణమూర్తి చూసిన సినిమాల సంఖ్య 25, నాలుగో వరుసలోని 50 తీసేస్తే రామారావు చూసిన సినిమాల సంఖ్య 16 వస్తాయి.


మీరు మలబార్ గ్లోరి టాయిలెట్ సబ్బును ఎన్నుకొన్నది చాల మంచిపని




గవర్నమెంట్ అఫ్ ఇండియా ప్రెస్.
జా పి క రో డ్